తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
06, జూలై, 2026



# కల్వకుర్తి మండలంలో "సర్" ఫారాల ఫీవర్..!

**- ఫారాలు ఎలా నింపాలో తెలియక ఓటర్ల అయోమయం**

**- గ్రామాల్లో అవగాహన లోపం.. నిరక్షరాస్యులు, వృద్ధుల ఆందోళన**

**- గిరిజన ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులుదంఎదుర్కొంటున్న ప్రజలు**

**కల్వకుర్తి,జూలై 5,(జనంసాక్షి):** కల్వకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ప్రస్తుతం సర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ఫారాల ప్రక్రియ ఓటర్లకు తలనొప్పిగా మారుతోంది. ఇంటింటికీ వెళ్లి బూత్ స్థాయి అధికారులు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్నప్పటికీ, వాటిని ఎలా నింపాలి,ఏ వివరాలు నమోదు చేయాలి, ఎక్కడ సమర్పించాలి అనే అంశాలపై స్పష్టమైన అవగాహన లేకపోవడంతో సామాన్యులు,నిరక్షరాస్యులు తీవ్ర అయోమయంలో పడుతున్నారు.గ్రామాల్లో ఫారాలు అందుకున్న పలువురు ఓటర్లు వాటిలోని కాలమ్‌లను అర్థం చేసుకోలేక స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, చదువు లేని వారు ఫారాలను చూసి ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు ధృవీకరణ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ ఫారాలు పంపిణీ చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఓటర్ల వివరాల ధృవీకరణ ఈ ప్రక్రియ ద్వారా జరుగుతోంది.

అయితే మండలంలోని కొన్ని గ్రామాల్లో ఫారాలు అందజేసిన తర్వాత వాటిని ఎలా నింపాలనే విషయంపై పూర్తి వివరణ ఇవ్వడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఫలితంగా ఒకరి వద్ద నుంచి మరొకరు సమాచారం తెలుసుకునే పరిస్థితి నెలకొంది.కొన్ని చోట్ల బీఎల్‌ఓలను సంప్రదించినా పూర్తి స్థాయి సమాచారం అందడం లేదని ఓటర్లు పేర్కొంటున్నారు. దీంతో ఫారంలో ఏ వివరాలు నమోదు చేయాలి, పాత ఓటరు వివరాలు ఎలా గుర్తించాలి,కుటుంబ సభ్యుల సమాచారం ఎలా నమోదు చేయాలనే అంశాలపై సందిగ్ధత కొనసాగుతోంది.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్యూమరేషన్ ఫారాలు ఓటరు వివరాల ధృవీకరణ కోసం పంపిణీ చేయబడుతున్నాయి. ఫారాలను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా సమర్పించే అవకాశం కూడా కల్పించబడింది.ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసేందుకు గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఫారాలు నింపే విధానంపై స్పష్టమైన సూచనలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

**ఎక్కువగా వస్తున్న సందేహాలు ఇవే..**

1),ఫారంలో ఏ కాలమ్‌లో ఏ వివరాలు నమోదు చేయాలి?

2),పాత ఓటరు వివరాలు లేకపోతే ఏం చేయాలి?

3),కుటుంబ సభ్యుల వివరాలను ఎలా నమోదు చేయాలి?

4),ఫారం తప్పుగా నింపితే సమస్య వస్తుందా?

5),ఫారం ఎక్కడ సమర్పించాలి?

6),బీఎల్‌ఓను ఎప్పుడు, ఎలా సంప్రదించాలి?

ఈ ప్రశ్నలకు కల్వకుర్తి మండలం లోని గ్రామ స్థాయిలో స్పష్టమైన అవగాహన కల్పిస్తే ఓటర్ల ఇబ్బందులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.


Enumeration Form

| | | | | |
|---|---|---|---|---|
| Elector's Name, EPIC, Address (Pre-printed) | Serial No., Part No. & Name, AC/PC Name, State (Pre-printed) | QR Code | Old Photo (Pre-printed) | Paste Current Photo |

# మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

**- ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి**

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**నర్సాపూర్, జులై 5 (జనంసాక్షి):** మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో, శిశిర ఆస్పత్రి సహకారంతో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అధికంగా బ్రెస్ట్ గర్భాశయ క్యాన్సర్‌కు గురవుతూ ముందుగా గుర్తించక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్యాన్సర్ పై అవగాహన ద్వారా క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించినట్లయితే క్యాన్సర్ అనే మహమ్మారిని ఓడించ వచ్చని అన్నారు. మహిళలు ఈ వ్యాధిన బారిన పడకుండా ఉండేందుకు తన కూతురు వైద్యురాలైనందున తన పార్లమెంట్ పరిధిలోని మండలాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరాలు శిశిర ఆసుపత్రి సౌజన్యంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు . ఈ అవకాశాన్ని



ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సంఘసాని సురేష్, బిజెపి ధార్మిక సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కవితా రెడ్డి, సీనియర్ నాయకులు పాప గారి పెద్ద రమేష్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, నిరంజన్ దాస్, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రాములు నాయక్, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్ నాయకులు బాదే బాలరాజ్, రాంరెడ్డి, సంఘసాని రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్

**చేర్యాల, జులై 05 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ బాసటగా నిలుస్తున్నారు. వార్డుకు చెందిన బసవరాజు రాజయ్య ఇటీవల విషయం తెలుసుకున్న కౌన్సిలర్ వారి కుటుంబాన్ని ఆదివారం వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి 50 కిలోల బియ్యం పది కిలోల నూనె అందజేసి ఆసరాగా నిలిచాడు. కాలనీలో ప్రజలకు ఏ ఆపద వచ్చినా వారికి అండగా నిలబడి తనకు తోచిన సాయం అందిస్తూ అండగా నిలబడుతున్నారు. వారి సేవలను కాలనీవాసులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఖాజ, కాటం మల్లేశం, బుట్టి యాదగిరి, పచ్చిమట్ల వెంకటయ్య గౌడ్, శనిగారి బిక్షపతి, శనిగారి లక్ష్మణ్, మాచర్ల వెంకట్, బస్వరాజు యాదగిరి, రాజేష్, బస్వరాజు కనకయ్య, పోచయ్య, గుర్జకుంట అంజయ్య, పుషవ్వ తదితరులు పాల్గొన్నారు.



# వరుసగా చోరీకి గురవుతున్న ట్రాన్స్ఫార్మర్లు

**- పట్టించుకోని అధికారులు**



**వెల్దుర్తి, ఏప్రిల్ 5 (జనంసాక్షి):** మండల పరిధిలోని హస్తాల్పూర్‌లో వరుసగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తు తెలయని దుండగులు ద్వంసం చేసి విలువైన కాపర్ వైర్లను ఎత్తుకెళ్లిన సంబంధిత శాఖ అధికారులతో పాటు పోలీస్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు గత కొన్నిరోజుల క్రితం విద్యుత్. ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లను ఎత్తుకెళ్లారు తిరిగి శనివారం రాత్రి యధావిధిగాని రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి విలువైన కాపర్ వైర్లను గుర్తు తలియని దుండగులు ఎత్తుకెళ్లారు దీంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. పోలీసుల గస్తీ లేకపోవడంతోనే దుండగులు ఇలా విచ్చలవిడిగా చోరీలకు పాల్పడు తున్నారని ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# న్యామతాబాద్‌లో పారిశుద్ధ్య చర్యలు



**న్యాల్‌కల్, జూలై 05, (జనంసాక్షి):** ఆడప, దడపాగా.. చిరు జల్లులతో కురుస్తున్న వర్షాలతో పలు జనసంచార కాలనీల ఆవరణలో పారిశుద్ధ్యం లోపించి, స్థానిక ప్రజానికం అంటూ రోగాల బారిన పడకుండా.. స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతిలు ముందస్తు చర్యలు చేపట్టారు. ఆదివారం గ్రామంలోని పలు కాలనీలో.. జన సంచార ప్రదేశాల రోడ్లకు ఇరువైపున పేరుకు పోయిన చెత్త, గడ్డి, మురుగుపై రసాయనాలతో పిచికారి చేయించారు. ప్రధాన కూడలీలు, ప్రార్థనాలయాలు, విద్యాసంస్థలు, తదితర ప్రదేశాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజానీకం అంటు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టినట్టు గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి**
**- తపస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్**



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 5(జనంసాక్షి):** ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ... చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయకపోవడంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి రావలసిన ప్రయోజనాలను జాప్యం లేకుండా విడుదల చేయాలని కోరారు. కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలను చెల్లిస్తూ ఎంటీఎస్ అమలు చేయాలని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించిన 010 అంశంపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 190 జీవో ద్వారా మిగిలిన వారికి ఉత్తర్వులు జారీ చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ విషయంలో సుప్రీంకోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని వెనక్కి తీసుకోవాలని తెలిపారు.

అలాగే పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అమలు చేయాలని, మార్గదర్శకాలు పూర్తయ్యే వరకు హెల్త్ కార్డ్ పేరుతో వాటా కోతలు విధించకూడదని అన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ఉన్న అన్ని సంఘాలను ట్రస్టులో చేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోసం ప్రతి ఏడాది వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాల కోసం అవసరమైన గ్రాంట్లను జూలై నెలలోనే విడుదల చేయాలని కోరారు.

# రాజాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్



**రాజాపూర్, జులై 5(జనంసాక్షి):** రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్ ను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, కార్యకర్తలను ఉత్సాహపరిచి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం, ఎమ్మెల్యే తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నిజాయితీతో పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్తతో కలిసి ముందుకు సాగుతానని శేఖర్ గౌడ్ స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో నత్తనడకన ఎస్ఐఆర్



**మక్తల్, జూలై 05 (జనంసాక్షి):** ఎస్ఐఆర్ ప్రారంభమై వారం రోజులైనా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఎలాంటి అవగాహన ప్రజలకు తెలియపరచలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామలింగం అన్నారు. ఆదివారం రుద్రసముద్రం గ్రామంలో ఎస్ఐఆర్ పై గ్రామ బిఎల్ఓ లతో సమావేశమై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఇంటికెళ్లి ఎస్ ఐ ఆర్ గురించి వివరించి నమోదు చేయించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి టీచర్లు మాత్రమే తిరుగుతున్నారు. వారికి ఎలాంటి సహకారం అందించడం లేదు. ఎస్ఐఆర్ పూర్తి కావాలంటే ప్రతి గ్రామంలో మూడు నాలుగు రోజులు గ్రామపంచాయతీ ముందు టెంట్ వేసి అందరికీ చెప్పి నిర్వహించాల్సిన అవసరం అవుతుందని తెలిపారు.

# నేడు నర్సాపూర్ లో బిఎల్ఏలతో సర్ పై సమీక్ష సమావేశం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



**నర్సాపూర్, జులై 5 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయికృష్ణ గార్డెన్‌లో సోమవారం నర్సాపూర్ నియోజకవర్గ బిఎల్ఏలకు సర్ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియ, బిఎల్ఏల బాధ్యతలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఓటర్ జాబితా సవరణలో భాగంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా సమీక్షలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కోరారు.

# హైదరాబాద్‌కు బయలుదేరిన మాలల ఐక్యవేదిక నాయకులు



**అమరచింత, జూలై 05 (జనంసాక్షి):** ఆదివారం ఏ.బి.సి.డి. వర్గీకరణలో మాలలకు రోస్టర్ పాయింట్లలో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ నేడు ఉదయం అమరచింత మండల కేంద్రం నుండి జాతీయ మాలల ఐక్యవేదిక నాయకులు హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు బయలుదేరారు. ఇందిరా పార్కుకు బయలుదేరిన వారిలో జాతీయ మాలల ఐక్యవేదిక నాయకులు కే వెంకటస్వామి విష్ణువర్ధన్ వీధ భార్గవ్ రామస్వామి నరేష్ రామ్మూర్తి రంగన్న రమేష్ పవన్ కుమార్ ప్రశాంత్ అజయ్ పెరుగు రమేష్ తదితరులు ఉన్నారు.

# భాస్కరాచారి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- 250 మందికి వైద్య పరీక్షలు**
**- ఉచిత మందుల పంపిణీ**



**బెజ్జంకి,జులై 5,(జనంసాక్షి):** మండలంలోనీ చిలాపూర్ గ్రామంలో ఆదివారం భాస్కరచారి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్‌రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శానగొండ స్వరూప భాస్కరచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శానగొండ స్వరూప మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే తనకు అత్యంత ప్రాధాన్యమని, ఇటీవలి కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా అనేక మంది అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చేరుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని,వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాము అనీ అన్నారు.సర్పంచిగా ఎన్నికైన తర్వాత గత డిసెంబరులో స్వర్గీయ భాస్కరచారి వర్ధంతి సందర్భంగా సురభి హాస్పిటల్, సిద్దిపేట వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని, ఇప్పుడు సన్‌రైజ్ హాస్పిటల్, కరీంనగర్ వారి సహకారంతో మరోసారి శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మంది గ్రామస్థులు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైన మందులను పొందారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని సర్పంచ్ స్వరూప తెలిపారు.

# రంగంపేటలో జై దుర్గ భవాని ఫుడ్ కోర్టు ప్రారంభం



**కొల్చారం, జూలై5 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "జై దుర్గ భవాని ఫుడ్ కోర్ట్" ను ప్రజాప్రతినిధులు ఆదివారం ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ కోర్ట్ పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు ఆరె రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మాట్లాడుతూ తమ ఫుడ్ కోర్ట్‌లో అన్ని రకాల రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కేవలం హోటల్‌కు వచ్చేవారికే కాకుండా, శుభకార్యాలు, ఇతర వేడుకలకు ఆర్డర్లపై కూడా వంటలు చేసి ఇస్తామని పేర్కొన్నారు. రంగంపేటతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు కూడా ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు. ఈ ప్రారంభోత్సవంలో తుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బండి రమేష్,దుర్గేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మచ్చ శ్రీనివాస్,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

**- చిన్నారుల క్రీడా సామాగ్రి సైతం అందజేత**
**- జన్మదినం సందర్భంగా వట్టం రతన్ గుప్తా దాతృత్వం**



**మక్తల్, జూలై 05 (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నుల ను ప్రముఖ వ్యాపారవేత్త వట్టం రతన్ కుమార్ గుప్తా పంపిణీ చేశారు. 47వ జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోట్ బుక్స్ పెన్నుల తో పాటు... వేలాది రూపాయల విలువ చేసే చిన్నారుల క్రీడా సామాగ్రిని అందించారు. ప్రతి ఏటా జన్మదినం సందర్భంగా విద్యార్థులకు సేవ చేస్తుంటారని, తాను చదువుకున్న పాఠశాలలో వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో వట్టం రతన్ సతీమణి వట్టం అనూష, వట్టం పుష్పవతి, వట్టం నిక్షయ, వట్టం సత్యరవి, కుటుంబ సభ్యులు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు హరిక్రిష్ణ, వనితా క్లబ్ అధ్యక్షురాలు ప్రసన్న, అంజయ్య ఆచారి, పాఠశాల కమిటీ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, కార్యదర్శి రవీందర్, సమితి సభ్యులు చిట్యాల ఆంజనేయులు, ప్రధాన ఉపాధ్యాయుడు కుర్మయ్య, పాఠశాల ఆచార్య మాతాజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ సత్తా

**- అమరావతి 10కే రన్‌లో నిరంజనమ్మ మెరుపు**







**తెలకపల్లి, జూలై 5,(జనంసాక్షి):** విధి నిర్వహణతో పాటు ఆదివారం ఉదయం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జాతీయస్థాయి అమరావతి 10కే రన్ క్రీడాలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయ వాడలో మండల పరిధిలోని బొప్పాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలేరు ఉప ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం నిరంజనమ్మ విశేష ప్రతిభ కనబరిచారు. దేశం నలుమూలల నుంచి వేలాది మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ జాతీయస్థాయి పోటీల్లో 10 కిలోమీటర్ల పరుగు పందెంలో నిరంజనమ్మ 4వ స్థానాన్ని కైవసం చేసుకొని తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, బొప్పాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరి నిరంజనమ్మను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తూ, క్రీడల్లోనూ జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నిరంజనమ్మ సాధించిన ఈ విజయంపై మండల ప్రజలు, బొప్పాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆలేరు ఉప ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వారి సొంత గ్రామమైన గౌరెడ్డిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆమె మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఘనంగా అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కమిటీలో చేర్యాలకు చోటు



**చేర్యాల, జులై 05 (జనంసాక్షి) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్ర భారతిలో కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్‌ల చేతుల మీదుగా కల్చరల్ కమిటీ వైస్ చైర్మన్ గా మంచాల ఆంజనేయులు, పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్‌గా తాటిపల్లి ఆంజనేయులుకు నియామక పత్రాలు అందజేశారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఐతరత్నాకర్, రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులు తడకలింగమూర్తి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, కార్యదర్శి హరినాథ్, జిల్లా మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ గార్లకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర మహాసభ లో పదవులు పొందిన వారిని చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఉప్పల నాగరాజు, కోశాధికారి తేరాల శ్రీనివాస్, పీఆర్ఓ డాక్టర్ శేరి బాలనారాయణ, ఉపాధ్యక్షులు అయిత రవీందర్, తదితరులు అభినందించారు.

# సర్ ప్రక్రియలో ప్రజలకు సహాయం కోసం స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, జులై 05 (జనంసాక్షి):**

సంగారెడ్డి పట్టణంలో 24, 26వ వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ ఆధ్వర్యం లో సర్ ప్రక్రియ లో ప్రజలకు సహాయం చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ క్యాంప్ లో 1500 కు పైగా ఓటర్ల కు మ్యాపింగ్ తో ప్రక్రియను పూర్తి చేశారు.ఈ శిబిరాన్ని ఆదివారం టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సందర్శించారు. పూర్తి చేసిన ఫారాలను మహిళలకు అందజేశారు.

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియ పైన, మ్యాపింగ్ ఎలా చేయాలో తెలియని వారి కోసం ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ ను ఆమె అభినందించారు.

ఈ కార్యక్రమంలో బిఎల్వో లతో పాటు మహమ్మద్ కుతుబుద్దిన్, షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ ఖాజా, జహీర్, అజ్జు, ఆబెద్, హుజేఫా, జాహెద్, అద్దూ, ఇఫ్తేకర్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అస్పత్రిలో నర్సులే డాక్టర్‌లు : ఎమ్మెల్యే మాణిక్ రావు





**జహీరాబాద్, జులై 5(జనంసాక్షి):** ఏరియా ఆస్పత్రిలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. డాక్టర్లు అందుబాటులో లేక నర్సులే ప్రసవం నిర్వహించడంతో పాటు, నవజాత శిశువుకు సకాలంలో ఆక్సిజన్ అందించడంలో నిర్లక్ష్యం వహించడంతో శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై ఆస్పత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యులు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం పొట్పల్లి గ్రామానికి చెందిన మనోహర అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో ఆదివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో డెలివరీ కోసం ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే ఆ సమయంలో విధుల్లో డాక్టర్లు లేకపోవడంతో నర్సులే ప్రసవం నిర్వహించారని కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రసవం అనంతరం పుట్టిన శిశువుకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడంతో వెంటనే ఆక్సిజన్ అందించాలని సిబ్బందిని పలుమార్లు కోరినా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. అనంతరం శిశువును ఆస్పత్రిలోని మొదటి అంతస్తుకు తీసుకెళ్లినా, అక్కడ కూడా ఆక్సిజన్ అందించే సిబ్బంది లేకపోవడంతో విలువైన సమయం వృథా అయి శిశువు ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు."ఉదయం నుంచే శిశువుకు ఆక్సిజన్ అవసరమని చెప్పినా ఎవరూ స్పందించలేదు. డాక్టర్లు లేరని ముందుగానే చెప్పి ఉంటే మరో ఆస్పత్రికి తీసుకెళ్లేవాళ్లం. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యమే మా బిడ్డ ప్రాణాలు తీసింది" అంటూ బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఘటనపై ఆగ్రహించిన బాధిత కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట నిరసనకు దిగారు. వారికి బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు.సమాచారం అందుకున్న టౌన్ ఏఎస్ఐ లవకుమార్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి ఆందోళనకారులను శాంతింపజేశారు.అనంతరం ఎమ్మెల్యే కే. మాణిక్‌రావు, మాజీ డీసీసీబీ చైర్మన్ శివకుమార్ పార్టీ నాయకులతో కలిసి ఆస్పత్రిని సందర్శించి వైద్య సిబ్బందిని ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే వెంటా ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు ఎం. వెంకటేశం, మాజీ కేతకి చైర్మన్ నర్సింహా గౌడ్, మల్లి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మండలంలో "కెపిఎల్‌డి" క్రికెట్ విలేజ్ ప్రీమియర్ లీగ్-2027 రిజిస్ట్రేషన్లకు ప్రారంభం

- **ఆరు గ్రామాల యువతకు క్రికెట్ మహోత్సవం.. కెపిఎల్‌డి-2027కు శ్రీకారం**
- **సంక్రాంతి వేళ క్రీడా సంబరాలకు సిద్ధం.. కెపిఎల్ డి టోర్నీ రిజిస్ట్రేషన్ ప్రారంభం**
- **గ్రామీణ క్రికెట్ ప్రతిభకు వేదికగా కెపిఎల్‌డి-2027**
- **యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం.. కెపిఎల్‌డి రిజిస్ట్రేషన్లు ప్రారంభం**



**రామాయంపేట, జులై 5 (జనంసాక్షి):** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని కాట్రియాల్,పర్వతాపూర్, లక్ష్మాపూర్, ధంతేపల్లి,కిషన్ తండా,జాప్లా తండా గ్రామాల యువత భాగస్వామ్యంతో నిర్వహించనున్న కేపీఎల్డీ (కాట్రియల్, పర్వతాపూర్, లక్ష్మాపూర్, దంతేపల్లి) విలేజ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్-2027 రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆరు గ్రామాల సర్పంచ్‌ల, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా ప్రారంభించారు. సంక్రాంతి-2027 సందర్భంగా నిర్వహించనున్న ఈ ప్రతిష్ఠాత్మక క్రికెట్ టోర్నమెంట్ ద్వారా గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే వేదిక కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి, జట్టు భావన,నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు గ్రామాల మధ్య ఐక్యత, స్నేహపూర్వక వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడమే టోర్నీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోర్నీ విజయవంతానికి సహకరిస్తున్న ఆరు గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆసక్తి గల జట్లు, ఆటగాళ్లు ఆలస్యం చేయకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఆగస్టు 15 – 2026 పూర్తి అవుతుంది. మిగతా పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ సర్పంచ్ గొల్లపల్లి నవీన్ గౌడ్, కాట్రియాల్ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా, పర్వతాపూర్ సర్పంచ్ తార్య నాయక్, కిషన్ తండా సర్పంచ్ రాణి రాజునాయక్, జాప్లా తండా బాన్సీలాల్ నాయక్, దంతేపల్లి సర్పంచ్ మస్కూరి బలరాజ్,కాట్రియాల్ ఉపసర్పంచ్ బాబు, లక్ష్మాపూర్ ఉపసర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, కెపిఎల్‌డి ఆర్గనైజర్స్, క్రీడాకారులు, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గణన ఫారాలను త్వరగా పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయండి

**- తహసీల్దార్ విజయ్‌కుమార్**



**తెలకపల్లి, జులై 5(జనంసాక్షి):** మండల కేంద్రంలో మరియు పరిధిలోని ప్రతి గ్రామాలలో ప్రతి ఇంటికి బీఎల్‌వోలు అందజేసిన ఓటరు గణన ఫారాలను ప్రజలు పూర్తి వివరాలతో నింపి, ఫోటో, ఆధార్ కార్డు వివరాలను జతచేసి వీలైనంత త్వరగా సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని తహసీల్దార్ విజయ్ కుమార్ ఆదివారం సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి చేసిన గణన ఫారాల ఆధారంగా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసి, ఎన్యుమరేషన్ ఫారాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియను ప్రజలు సహకరించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ మేరకు మండలంలోని రామిరెడ్డిపల్లి, ఆలేరు, బొప్పల్లి గ్రామాల్లో పర్యటించి, జరుగుతున్న గణన ప్రక్రియను పరిశీలించారు. బీఎల్‌వోలతో మాట్లాడి ఫారాల పంపిణీ, సేకరణ, ఆన్‌లైన్ నమోదు పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రతి ఇంటి నుంచి గణన ఫారాలను సకాలంలో సేకరించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు కూడా ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సాహితి హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**- రక్తాన్ని దానం చేద్దాం... మనిషి ప్రాణాన్ని కాపాడుదాం**



**సంగారెడ్డి, జూలై 5 (జనంసాక్షి):** సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన కార్యక్రమాన్ని సాహితీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో రక్తాన్ని దానం చేసేందుకు యువకులు స్నేహితులు ప్రజలు రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా సాహితీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈసారి కూడా సాహిత్య ఆస్పటల్ నేతృత్వంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి స్వయంగా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ హాస్పిటల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత



**మెదక్ మున్సిపాలిటీ జులై 05, (జనంసాక్షి):**
మెదక్ పట్టణంలో 29వ వార్డు కుమ్మరిగడ్డకు చెందిన పరాంకుశం రాజు గారి కుమారుడు సాయి అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వెంటనే స్పందించారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ ఆర్థిక సహాయం అందించిన వారిలో 29వ వార్డు కౌన్సిలర్ బట్టి ఉదయ్, పూల మల్లేష్, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ పెంటా గౌడ్ సూఫీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం



**కొల్చారం, జూలై 5 (జనంసాక్షి):** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో డాక్టర్.పెంటాగౌడ్ సూఫీ హాస్పిటల్ సహకారంతో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 200 మందికి ఉచితంగా ఓపి మరియు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైనటు వంటి మందులు ఉచితంగా అందజేయడం జరిగిందనీ డాక్టర్ పెంట గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ డాక్టర్ పెంటా గౌడ్ సుఫీ హాస్పిటల్ వారికి అభినందిస్తూ సన్మానించారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు నాని వార్డు మెంబర్లు హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



**చేర్యాల, జులై 05 (జనంసాక్షి) :**
సిద్దిపేటకు చెందిన రెవెన్యూ చేర్యాల ఇన్స్పెక్టర్ బొంగురం రాజేందర్ రెడ్డి-రేఖా దంపతుల కుమార్తెలు ఆన్విక శ్రీ రెడ్డి, ఆర్యాని రెడ్డి ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం సిద్దిపేట పట్టణంలోని వీఏఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జనగామ నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు.
వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు కామిడి రమేష్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ గౌడ్, మారేళ్ల భాస్కర్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, బైతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు రవికుమార్‌ను సత్కరించిన నేతలు



**మక్తల్, జూలై 05 (జనంసాక్షి):** మక్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఎంపికైన అలుకూరి రవికుమార్ ను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతుతో పాటు మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, అన్ని వార్డుల కౌన్సిలర్ లు, మార్కెట్ డైరెక్టర్‌లు, కీలక నాయకులు, కాంగ్రెస్ అన్ని విభాగాలకు చెందిన ప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వసనీయతకు మంత్రి వాకిటి శ్రీహరి పెద్ద పీట వేశారని, ఆయన నమ్మకం వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రవికుమార్ ధన్యవాదాలు చెబుతూ, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్‌గా తనకు సహాయసహకారాలు ఇలాగే అందిస్తూ, పార్టీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించిన శివారెడ్డి



**నారాయణపేట, జూలై 5(జనంసాక్షి):** నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నారాయణ పేట్ మండలం లో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ,నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, శాసన్ పల్లి, పాతతండా లింఘంపల్లి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి గృహప్రవేశం చేయించారు.కార్యక్రమంలో నారాయణ పేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, జిల్లా మైనారిటీ నాయకులు గౌస్, మాజీ ఎంపీటీసీ జనార్ధన్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

## వెన్నచేడులో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

**- విగ్రహఆవిష్కరణకు భారీసంఖ్యలో హాజరైన ప్రజలు, యువకులు ఆయా పార్టీ నాయకులు**

**- శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపు..**



**గండిడ్, జూలై 05(జనంసాక్షి):**
గండేడ్ మండలంలోని వెన్నచేడు గ్రామంలో ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి అతిథులుగా, ఆదిత్య పరశ్రీ స్వామీజీ,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,గోషమహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్, బూనేటి కిరణ్, గ్రామ సర్పంచ్, గుర్రాల నవనీత చెన్నయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అతిథులు చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా, శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు,దేశభక్తి,స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలను కొనియాడారు.అనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడిన ప్రజాప్రతినిధులు,శివాజీ మహారాజ్ భారత చరిత్రలో చిరస్మరణీయమైన మహానాయకుడని పేర్కొన్నారు.యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి,ధర్మ పరిరక్షణ,సమాజ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.శివాజీ చూపిన పరిపాలనా దక్షత,ప్రజలసంక్షేమం పట్ల ఆయనకున్న అంకితభావం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మహిళలు,యువత భారీ సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమ ప్రాంగణం జై శివాజీ, జై భవాని నినాదాలతో మారుమోగింది. వేడుక అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా,పెద్ద సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.
మొత్తం కార్యక్రమం అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో,విగ్రహందాత వేన్న ఈశ్వరప్ప,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,గ్రామస్తులు యువకులు నాయకులు పాల్గొన్నారు.

## రెండు హామ్ రోడ్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు**

**బెజ్జంకి,జులై 5,(జనంసాక్షి):** మండలంలోని అంబేద్కర్ కూడలి వద్ద మండలానికి రెండు హామ్(హెచ్ఏఎం)రోడ్లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది అనీ అన్నారు.మండలానికి రెండు హామ్ రోడ్లను మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య,శానగొండ శ్రవణ్,జెల్లా ప్రభాకర్,రావుల నరసయ్య,పర్ష సంతోష్,బొనగం రమేష్,యూత్ అధ్యక్షుడు కర్రావుల సందీప్,చెప్యాల శ్రీనివాస్,ఇస్కిల్ల



ఐలయ్య,ఐలేని మహేందర్ రెడ్డి,బండి వేణు,జీల లింగం,కర్రావుల శంకర్,బోనగిరి శ్రీనివాస్,గుగ్గిళ్ల రాజు,మధు,చంద్రం, రమేష్,సునీల్, సారయ్య,వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్,సత్యం, అనిల్ తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటలో ఎమ్మెల్యేకు క్షీరాభిషేకం



**పాపన్నపేట, జులై 5 (జనంసాక్షి) :** వెంకంపల్లి కామారెడ్డి జిల్లా,రామతీర్థం మెదక్ జిల్లా సరిహద్దు లోని వంతెన వారధి కీ అనుసంధాన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 25.50 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల హస్తం శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్నపేట లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు.

## మంట కలిసిన మానవత్వం

**- 24వ రోజులుగా దీక్ష చేస్తున్న బాధిత కుటుంబం**
**- "మాకు న్యాయం చేసే వరకూ పోరాటం చేస్తాం"**
**- ఊరి ప్రజల ముందుకు బాధిత కుటుంబం ఆవేదన**



**సిద్దిపేట, జులై 05 (జనంసాక్షి) :** గత నాలుగు సంవత్సరాలుగా తమ కుటుంబం తీవ్రమైన అన్యాయాలు, వేధింపులు, సామాజిక బహిష్కరణ, ఆస్తి వివాదాలు, ప్రాణహాని ప్రయత్నాలు ఎదుర్కొంటోందని ఆరోపిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన బాధిత కుటుంబం కోల వరలక్ష్మి–శ్రీకాంత్ దంపతులు చిన్నపిల్లలతో కలిసి 24వ రోజు కూడా న్యాయం కోసం ప్రజలను, ప్రజాప్రతినిధులను ఆ కుటుంబం వేడుకుంది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం, తమపై గ్రామంలోని కొందరు వ్యక్తులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కులం నుంచి బహిష్కరించారని, తమ కుటుంబ పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగేలా గ్రామంలోనూ, బయటా తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కుటుంబ ఆస్తులు ఇప్పటికే పంచుకున్నప్పటికీ, ఇంకా ఆస్తి వివాదాల పేరుతో తప్పుడు ప్రచారం చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని పేర్కొంది. అంతేకాకుండా, తమ కుటుంబ సభ్యుల ప్రాణాలకు ముప్పు కలిగించేలా పలుమార్లు దాడులు జరిగాయని, చిన్న పిల్లల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగించే ఘటనలు చోటుచేసుకున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, గత ఆరు నెలలుగా జరిగిన విచారణలో సంబంధిత అధికారులు వాస్తవాలను తెలుసుకున్నారని, ఉన్నతాధికారులు కూడా విషయాన్ని పరిశీలించి తమకు న్యాయం చేయాలని స్థానిక పోలీసులకు సూచించినట్లు వారు తెలిపారు. అయితే, ఇప్పటికీ తమకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని బాధిత కుటుంబం ఆరోపించింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వాస్తవాలను నిష్పక్షపాతంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

మాకు ఎలాంటి ప్రత్యేక సాయం అవసరం లేదని అంటున్నారు. జరిగిన అన్యాయానికి చట్టబద్ధమైన న్యాయం మాత్రమే కావాలని, నిజాలు బయటకు వచ్చి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను, ప్రజా ప్రతినిధులను, గ్రామ ప్రజలను మనస్ఫూర్తిగా కోరుతున్నామని బాధిత కుటుంబం భావోద్వేగంతో తెలిపింది.

## కాంగ్రెస్ పార్టీ మండలనూతన అధ్యక్షులను సన్మానం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**అమరచింత, జులై 5(జనంసాక్షి):** ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో హైదరాబాద్ నందు కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడు రాజేశ్వర్, రెడ్డి పట్టణ అధ్యక్షులు రవికాంత్ ను అభినందించారు. పాడి పరిశ్రమ పశుసంవర్తక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నూతనంగా ఎన్నికైన రాజేశ్వర్, రెడ్డి రవికాంత్ లకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆత్మకూర్ మండల నూతన అధ్యక్షులు నాగేశ్వర్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ లు ను అభినందించారు. మంత్రి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ వైస్ చైర్మన్ నాగరాజు, గౌడు అమరచింత, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయం స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము పాల్గొన్న ఎమ్మెల్యే



**కేటీదొడ్డి, జులై 05(జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమెహన్ రెడ్డి గారు హాజరయ్యారు. శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, నవగ్రహాలు బొడ్రాయి ప్రతిష్టలు సందర్భంగా ఎమ్మెల్యే గారు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది. అదేవిధంగా నందిన్నె ప్రకాష్ రావు స్వామి స్వగృహం నందు పీఠాధిపతి స్వామి వారి ఆశీస్సులను పొందిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలి. గ్రామలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలి దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడుతున్నారు.

అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహంతో గ్రామ అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. గ్రామంలోని రైతులకు అభివృద్ధి చెందాలి. పాడిపరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలి. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు ఉరుకుందు, మైలగడ్డ చంద్రశేఖర్, రంగారెడ్డి, వెంకటేష్, మహాదేవ్, వీరేష్, రంగస్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో శ్రీ అంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



**కొండాపూర్, జులై 5 (జనంసాక్షి):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంజనేయ స్వామి ఆలయంతో పాటు శివ పంచాయతనం, శ్రీ సీతారామచంద్ర స్వామి, ఎల్లమ్మ, ఊరడమ్మ దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పుణ్యాహవచనం, గణపతి పూజ, రక్షాబంధనం, అంకురార్పణ, యాగశాల ప్రతిష్ఠ, మహామంత్ర హోమాలు, కలశారాధన, మండపారాధన, ధ్వజారోహణ, గజస్తంభ ప్రతిష్ఠ తదితర క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ గర్భగుడిలో దేవతా విగ్రహాలను వేదఘోషల మధ్య ప్రతిష్ఠించగా, భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా విచ్చేసిన పీఠాధిపతులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ధర్మ పరిరక్షణ, భారతీయ సనాతన సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని, యువత ధార్మిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు.

మహోత్సవాల్లో టీజీఐఐసీ నాయకురాలు నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్యే తనయుడు చింత సాయి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన గ్రామ శోభాయాత్ర విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ పరిసరాల్లో భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ నిర్వహించగా వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. చివరి రోజు మహాపూర్ణాహుతి, మంగళహారతి, తీర్థప్రసాద వితరణతో మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. శ్రీ అంజనేయ స్వామివారి కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, జూలై 5(జనంసాక్షి):** మండలం పరిధిలోని నీల్లిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. సద్దలోనిపల్లి గ్రామంలో పద్మమ్మ మంజూరు చేశారు. ఎల్కూర్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు రాజశేఖర్, గోవిందు ఇల్లు మంజూరుచేశారు. తాటికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు దేవరాజు,రమేష్ లకు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మెన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, సర్పంచులు తుమ్ కృష్ణారెడ్డి, వినోద్, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,నాయకులు చక్రధర్ రెడ్డి,మైలగడ్డ చంద్రశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటన్న, భానుప్రకాష్ రెడ్డి, రామకృష్ణ, రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం ప్లాట్ల బాధితులకు న్యాయం చేస్తాం

**- బిల్డర్‌పై కఠిన చర్యలు తప్పవు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**రామచంద్రాపురం, జూలై 5(జనం సాక్షి):** కొల్లూరు లక్ష్మీపురం ప్లాట్ల యజమానుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొల్లూరులో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1984లో సర్వే నంబర్లు 173 నుంచి 190 వరకు ఉన్న 142 ఎకరాల్లో సుమారు 1,500 మంది ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనల మేరకు ప్లాట్లు కొనుగోలు చేశారని తెలిపారు. అనంతరం కొందరు తప్పుడు పత్రాలతో అదే ప్లాట్లను విక్రయించి అసలు యజమానులను మోసగించారని ఆరోపించారు.
బీఎల్ ప్రసాద్ ఫోర్జరీ సంతకాలతో ప్లాట్లను కబ్జా చేసి హెచ్‌ఎండీఏ అనుమతులతో నిర్మాణాలు చేపట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అక్రమ అనుమతులను రద్దు చేయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ప్లాట్ యజమానుల హక్కులను పరిరక్షించడంలో రాజీ పడబోమని, ఎంతటి పెద్దవారు అడ్డొచ్చినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రతి ప్లాట్ యజమానికి పూర్తి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.
సమావేశంలో సీనియర్ నాయకులు నరసింహ, యాదయ్య, వెంకట్రాంరెడ్డి, మధు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వం

**- గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి**
**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**
**- గ్రామపంచాయతీ భవన ప్రారంభం**
**- మహిళ సమైక్య భవనాలకు భూమి పూజ**





**వెల్దుర్తి, జులై 5 (జనంసాక్షి):** రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం రోజు ఉప్పు లింగాపూర్ రామయ్యపల్లి గ్రామాలలో మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు అలాగే రామయ్యపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు వెల్దుర్తి నుండి మెదక్ వరకు రెండు వరుసల రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని కాంట్రాక్టర్ ఆలస్యంతో పనులన్నీ ఎక్కడికి అక్కడే నిలిచి పోయాయని ఆ నిధులను రద్దు చేస్తేనే తిరిగి కొత్త నిధులు మంజూరు అవుతాయని రోడ్డు నిర్మాణానికి సంబంధించి సంబంధిత శాఖ మంత్రి ని కలిసి విన్నవించడం జరిగిందని అలాగే అసెంబ్లీలో సైతం రోడ్డు బాగోలేక ఎంతోమంది ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రస్తావించిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు గత ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమం నిర్వహించడంతో గ్రామాల రూపురేఖలు మారాయని ప్రస్తుత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీలు అశోక్ గౌడ్ మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రవణ్ కుమార్ కోదండ కృష్ణ గౌడ్ రమేష్ చందర్ తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మారుతీ నగర్, మధుర నగర్ కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే

**- సమస్యల పరిష్కారానికి హామీ..**



**అమీన్పూర్, జూలై 5 (జనంసాక్షి):**
అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తూ.. నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్, మధురా నగర్ కాలనీలో పర్యటించి.. ప్రజలతో నేరుగా సమావేశమయ్యారు. కాలనీలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలు రోజురోజుకి అభివృద్ధి చెందిన మూలంగా పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు పునర్నిర్మాణం చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. పై రెండు కాలనీలలో ప్రధాన సమస్యలైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వర్షపు నీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ ను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. అతి త్వరలో వీటి నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. బీరంగూడ శివాలయం కమాన్ వద్ద డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిఈ వెంకటరమణకు సూచించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు అవగతమవుతాయని అధికారులకు తెలిపారు. ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సైతం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, సీనియర్ నాయకులు జగదీష్, రమేష్ గౌడ్, సునీత, లక్ష్మీకాంత్ రెడ్డి, దాసు, మల్లేష్, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# మీ ఓటు - దేశ భవితవ్యం

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఎస్ఐఆర్ లక్ష్యం**




**జడ్చర్ల, జూలై 5 (జనంసాక్షి):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఒక అద్భుతమైన ఆయుధం. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జడ్చర్లలో కొనసాగుతోంది. ఓటర్ల జాబితాలోని లోపాలను సరిదిద్ది, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలు ఇంటింటికీ వచ్చి అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారమ్‌ను ఎలా నింపాలో తెలియక చాలా మంది అయోమయానికి గురవుతున్నారు.
ముందుగా బిఎల్‌ఓ మీకు అందజేసిన ఫారమ్‌లో ముద్రించిన వివరాలను నిశితంగా పరిశీలించండి. ఈ సర్వే ప్రధాన ఉద్దేశ్యం 2002 నాటి ఓటర్ల జాబితాతో ప్రస్తుత వివరాలను అనుసంధానించడం. పాత ఓటర్ల వివరాలు అందుబాటులో ఉంటే, వాటిని ఫారమ్‌లో కచ్చితంగా నమోదు చేయండి. ఓటరు కార్డులో చిరునామా మారినా లేదా ఇతర మార్పులు ఉన్నా ఆ వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. ఫారమ్ నింపడం పూర్తయ్యాక బిఎల్‌ఓ సంతకంతో కూడిన అక్నాలెడ్జ్‌మెంట్‌ను (రశీదు) ఖచ్చితంగా తీసుకోండి.
ఈ సర్వే ప్రక్రియ కేవలం వివరాల నమోదు కోసం మాత్రమే. దీని కోసం ఎటువంటి ఒరిజినల్ పత్రాలను బిఎల్‌ఓలకు అందజేయాల్సిన అవసరం లేదు. కేవలం సమాచారాన్ని మాత్రమే నమోదు చేయాలి బిఎల్‌ఓని కలవలేని వారు voters.eci.gov.in https://voters.eci.gov.in ద్వారా కూడా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఇంటింటి సర్వే ఈ నెల 24 వరకు మాత్రమే కొనసాగుతుంది. ఆ తర్వాత జూలై 31న డ్రాఫ్ట్ జాబితా విడుదలవుతుంది. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలియజేయవచ్చు. చివరగా అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా ప్రచురితం కానుంది.ఎటువంటి ఆందోళన చెందకుండా, వాస్తవ వివరాలతో ఫారమ్‌ను నింపడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో మీ పాత్రను సక్రమంగా నిర్వహించండి. మరిన్ని సందేహాల కోసం 1950 హెల్ప్‌లైన్‌ను లేదా స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలి.

# పేట జిల్లాలో ఎంపీ డి.కె.అరుణ పర్యటన



**నారాయణపేట జిల్లా బ్యూరో జూలై 5(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో ఈ నెల 6న పాలమూరు ఎంపీ డి కే అరుణ పర్యటిస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఉదయం 10:30 గంటలకు నారాయణపేట మండలం, బోయిన్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, పాఠశాలకు కంప్యూటర్స్ అందజేస్తారు. ఉదయం 11:00 గంటలకు నారాయణపేట టౌన్ లక్ష్మీ బంకెట్ హాల్ లో జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:00 గంటలకు నారాయణపేట మండలం, అప్పంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్ల ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు నారాయణపేట మండలం, కొల్లంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లప్రారంభిస్తారు.మధ్యాహ్నం 4:15 గంటలకు ధన్వాడ మండలం, మంత్రోనిపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లు మరియు సీసీ రోడ్డు ప్రారంభిస్తారు. సాయంత్రం 5:00 గంటలకు యెలిగండ్ల గ్రామంలో బీజేపీ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు.

# గురుకుల విద్యాసంస్థల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు

**నారాయణపేట జిల్లా బ్యూరో జూలై 5(జనంసాక్షి):** మరికల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) మరికల్ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారిణి బి. నాగమణి మాల తెలిపారు. మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి జిల్లా స్థాయిలో జూలై 6, 2026 తేదీన ఈ స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నారు.దీనిలో భాగంగా, నారాయణపేట జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 5 బాలికల దామరగిద్ద (బాలురు) కళాశాలల్లో ఎం పి సి,బై పి డి గ్రూపులలో ఉన్న ఖాళీల భర్తీ కోసం ప్రవేశాలు జరగనున్నాయి. మరికల్ గురుకుల క్యాంపస్ లో జరిగే ఈ స్పాట్ కౌన్సెలింగ్ కు నేరుగా హాజరుకావాలని కోరారు..విద్యార్థులు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్లు అన్ని ధృవపత్రాల రెండు సెట్ల జిరాక్స్ కాపీలు పదో తరగతి షార్ట్ మెమోబోనఫైడ్ సర్టిఫికెట్ ,స్టడీ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం,నివాస ధృవీకరణ పత్రం, సి,విద్యార్థి ఆధార్ తల్లిదండ్రుల ఆధార్ కార్డ్ జిరాక్స్,4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలువిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.